తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం
21 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు

అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మెట్‌పల్లిలో నూతనంగా మంజూరైన 3737 సామాజిక భద్రతా పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు



జగిత్యాల, నవంబర్ 20, జనంసాక్షి :
ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన నూతన సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు లు పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కొత్తగా పింఛన్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూమెట్‌పల్లి పట్టణంలో నూతనంగా మంజూరైన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పింఛన్ వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల



కార్పొరేషన్ లో ప్రజా సమస్యల పై గళమెత్తిన 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని

- **హౌసింగ్ బోర్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి**
- **అవినీతి ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి**
- **అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందించాలి**
- **7వ డివిజన్‌కు అదనంగా 4గురు పారిశుద్ధ్య కార్మికులను కేటాయించాలి**

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి) :
కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశంలో 7వ డివిజన్ పరిధిలోని సమస్యలతో పాటు నగరంలోని పలు కీలక ప్రజా సమస్యలను 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు, మేయర్ దృష్టికి తీసుకువస్తూ, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, పెన్షన్ల మంజూరు, మున్సిపల్ పాలనలో పారదర్శకత వంటి అంశాలపై సమావేశంలో తన అభిప్రాయాలను వెల్లడించారు.

హౌసింగ్ బోర్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి..

7వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన రహదారులపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా స్థానిక ప్రజలు, ముఖ్యంగా రహదారులపై ప్రయాణించే పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలోనే ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని తాను సూచించిన ప్రాంతాల్లో వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మేయర్, కమిషనర్‌ను కోరారు.

వార్తా లోపలి పేజీలో

కరీంనగర్‌లో 30 శాతం తాగునీరు వృథా

లీకేజీల మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలి:అంజన్ కుమార్ డిమాండ్

- **మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీసిన కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్**
- **స్మార్ట్ సిటీ లైట్లు వెలగక కరీంనగర్ అంధకారం నాణ్యతలేని లైట్లపై మేయర్ ను నిలదీత**
- **అర్హులైన చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలి**

కరీంనగర్, క్రైమ్ నవంబర్ 20 (జనంసాక్షి) :
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం (మున్సిపల్ కౌన్సిల్) జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ లో నీటి వృధాపై అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీశారు.

నీటి లీకేజీపై నిలదీత :
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన కరీంనగర్ పట్టణంలో వాటర్ సప్లై లో లీకేజీ వ్యవస్థ ద్వారా 30% నీరు వృధాగా పోతుంది. దీనిని అరికట్టలేని అధికారులు ఉండి ఏం లాభం ప్రపంచమంతా కరువు పరిస్థితి, ఎల్ నినో పరిస్థితి ఏర్పడితే కరీంనగర్ లో నీటి వినియోగంపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని అధికారులను ఉద్దేశించి నిలదీశారు. ఈ సందర్భంగా వెంటనే అధికారులు ఈ నీటి లీకేజీని మరమ్మత్తులు చేసి తాగునీటిని ఆదా చేయాలని గట్టిగా వాదించారు.
పట్టణంలోని డివైడర్లలో ఉన్న చెట్లకు మనం తాగే మంచినీరు శుద్ధి చేసిన మంచినీటిని పోయడం ఎంతవరకు సమంజసం? మరి కరీంనగర్ లో సాఖ ప్లాంట్ ఉండి మనం ఆ నీటిని ఎందుకు చెట్లకు వాడడం లేదని ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు.



స్మార్ట్ సిటీ లైట్లపై :
కరీంనగర్ పట్టణంలో స్మార్ట్ సిటీ ద్వారా పెట్టిన లైట్లు కరీంనగర్ గల్లీలలో అంధకారంగా ఏర్పడి, ఇప్పుడున్న పరిస్థితుల్లో చీకటితో కరీంనగర్ అంతా అంధకారం అయిపోయింది. మరి మేయర్ గారు మీకు కనిపించడం లేదా అని నిలదీశారు. కరీంనగర్ లో రెండు రోజులకే లైట్లు వెలగకపోవడం, పెట్టిన మానే కార్మికులు చెప్పడం... నాణ్యతలేని లైట్లు పెడుతున్నారా? మరి ఎందుకు లైట్లు వెలుగుతలేవు ఈ లైట్ల మీద అధికారులు ఏం చేస్తున్నారు టెండర్ పిలిచినప్పుడు లైట్లు ఎందుకు నాణ్యమైనవి తీసుకోలేకపోయారని ఈ సందర్భంగా ఈయన అన్నారు.

జీవిత బీమా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన షబ్బీర్ అలీ, ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డిజిల్లా ప్రతినిధి నవంబర్ 20(జనంసాక్షి): పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని 38వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్‌తో కలిసి ఆయన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడకుండా తక్షణ ఆర్థిక సహాయం అందించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. బీమా అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, కుటుంబ సభ్యుల ఆత్మగౌరవానికి, పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసా అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. నామినీ వివరాలను నమోదు చేసే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, పీడీ శ్రీధర్ రెడ్డి, ఎంఆర్ఓ హిమబిందు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు

దొనకంటి నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భీంగల్



భీంగల్ నవంబర్ 20 జనం సాక్షి:భీంగల్ మండలంలోనీ లింబాద్రి గుట్ట పర్యటనకు వస్తున్న మంత్రి సీతక్కను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అడ్డుకుంటారని ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది.ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేసిన తర్వాత భీంగల్ లో అడుగు పెట్టండి సీతక్క.2016 పెన్షన్ ను 4000 కు పెంచిన తర్వాత, 4016 పెన్షన్ ను 6000 కు పెంచిన తర్వాత, మహాలక్ష్మి పథకం పేరిట ఆడబిడ్డలను మోసం చేసిన మీరు వారికి ఇవ్వాల్సిన 2500 పెన్షన్ ఇచ్చిన తర్వాతనే భీంగల్ లో అడుగు పెట్టాలని లేదంటే అడుగడుగునా ప్రజలు మిమ్మల్ని నిలదీస్తారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.అరెస్ట్ అయిన వారు భీంగల్ కౌన్సిలర్ నీలం రవి,బోదిరె నర్సయ్య, బెజ్జోరా సర్పంచ్ మేష కార్తీక్, సతీష్ గౌడ్, రామచందర్ గౌడ్, జాన్ శ్రీనివాస్, మూత అశోక్, సుంకర్ గాంధీ పాకాల సునీల్, కైత సాగర్ తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

మోస్రా మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 జనం సాక్షి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియ మోస్రా మండలంలో కొనసాగుతోంది.నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మోస్రాలో మూడు రిజిస్ట్రేషన్ కౌంటర్లు, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ దరఖాస్తుల నమోదు చేపడుతు న్నారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏ. పురుషోత్తం నమోదు కేంద్రాలను సందర్శించి, జరుగుతున్న నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకంపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వీఓఏ, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ మండల సమావేశం



గన్నేరువరం, నవంబర్ 20 (జనంసాక్షి):గన్నేరువరం, నవంబర్ 20: గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బీజేపీ మండల సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ తెలిపారు.ఈ నెల 23న కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో నిర్వహించే మహాయాత్రను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి బూత్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న పదాధికారులు, శక్తికేంద్ర ఇంచార్జిలు, ముఖ్య నాయకులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.సమావేశంలో మండల ఇంచార్జి సుగుర్తి జగదీశ్వరాచారి, ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము, బొమ్మాడి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు అటికం రాంచంద్రం, కోశాధికారి బద్దం అనంతరెడ్డి పాల్గొన్నారు.

ఎస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్షా నిర్వాహకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన : పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 జనం సాక్షి:నవంబర్ 29న (ఆదివారం) నిర్వహించబోయే ఎస్.ఐ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయిచైతన్య తెలియజేశారు.ఈ సందర్భంగా నేడు నిజామాబాద్ పోలీస్ కార్యాలయం యందు మధ్యాహ్నం 2 గంటల కు తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్ మెంటు బోర్డు నియమావళి మేరకు పరీక్షా కేంద్రాల రీజినల్ కో ఆర్డినేటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ , ఎ.సి.పిలు , సి.ఐలు , ఎస్.హెచ్.ఓలు , ఎస్.ఐలకు లి" అవగాహన కార్యక్రమం "లి నిర్వహించి పరీక్ష సమయంలో సిబ్బంది మరియు విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో మొత్తం 6810 మంది అభ్యర్థులు ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని , ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని , ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారని , అన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఫర్నిచర్ , గాలి , వెలుతురు , నీటి వసతి ఏర్పాటు చేయాలని , ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.రాత పరీక్షకు హాజరుఅయ్యే అభ్యర్థుల గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని , ఇందుకు వీలుగా అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందుగానే (ఉదయం 9 గంటలకు) పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని , 9 గంటల నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రములోనికి అనుమతించడం జరుగుతుంది అని సూచించారు. 10 గంటల తర్వాత అభ్యర్థులకు 1 నిమిషము ఆలస్యం అయిన పరీక్ష కేంద్రములోనికి అనుమతించరని , అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రము లను 1 రోజు ముందుగానే వచ్చి చూసుకోవాలని , మరుసటి రోజు పరీక్ష కేంద్రానికి రావడానికి సులువుగా ఉంటుందని అన్నారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్ టికెట్ లో పొందుపరిచి ఉంటాయని , అభ్యర్థులు ఒకటికి రెండు సార్లు హాల్ టికెట్ లోని నిబంధనలు చదువుకోవడం మరిచిపోవద్దని , పరీక్షా హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ ,ఇతర వస్తువులకు అనుమతి ఉండదని , చేతులకు గోరింటాకు ,మెహందీ వంటివి పెట్టుకోవడం వలన బయోమెట్రిక్ లో వేలి ముద్రలు సరిగ్గా వచ్చే అవకాశం ఉండదని, తద్వారా అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉంటుందని విషయాన్ని గ్రహించి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గోరింటాకు , మొహందీ వంటివి పెట్టుకోరాదని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రములోనికి అనుమతించరని , సెల్ ఫోన్లు , వాచులు మొదలగునవి ఎవ్వరూ తీసుకురాకూడదని తెలిపారు.ఇట్టి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలు ఉంటుందని అన్నారు.పరీక్షకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయబడతాయని తెలిపారు. ఎంపిక విధానం పూర్తిగా పారదర్శకంగా జరుగు తుందని అభ్యర్థులు గుర్తించాలని , ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్ళను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని , అటువంటి మోసగాళ్ళ సమాచారం పోలీసులకు తెలుపాలని అన్నారు. బస్టాండ్ వద్ద అభ్యర్థులకు పరీక్ష కేంద్రాల రూట్ మ్యాప్ గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారని అన్నారు.ఈ రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కో-ఆర్డినేటర్ (గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్) పి. రామ్ మోహన్ రెడ్డి , పోలీస్ నోడల్ ఆఫీసర్ అదనపు డి.సి.పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ ల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నను వీరి దృష్టికి తీసుకువచ్చి , వారి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సి.టి.సి , సి.సి.ఎస్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పిలు ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , రాజశేఖర్ , నరేందర్ , శ్రీశైలం ,గురు నాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ మల్లేష్ , సి.ఐలు , ఎస్.హెచ్.ఓలు , ఎస్.ఐలు , ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ , ఐ.టి సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.5 లక్షల జీవిత బీమాతో నిరుపేద కుటుంబాలకు భరోసా

వెల్జీపూర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



ఇల్లంతకుంట నవంబర్ 20 (జనంసాక్షి)కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కొండంత అండగా నిలుస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత, భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా అర్హులైన పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా ప్రయోజనం కల్పించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు .గత బీఆర్ఎస్ పాలనలో నిరుపేదలు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.చేయూత పింఛన్ల ద్వారా దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడ ంలో భాగంగా రాష్ట్రంలో 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమ ంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో వై.శశికళ, తహసీల్దార్ ఆర్.సురేష్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఐరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, సర్పంచ్ ల మండల ఫోరమ్ అధ్యక్షుడు మామిడి రాజు, నేరెళ్ల విజయ్ గౌడ్ తదితరులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి

42వ డివిజన్ లో రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 జనం సాక్షి:ఇందూరు: నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 42వ డివిజన్ లో గల చంద్రశేఖర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్పెషల్ ఫండ్ విడుదల చేస్తే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. తన అంతిమ లక్ష్యం కూడా అదే అని స్పష్టం చేశారు. గత కౌన్సిల్ సమావేశంలో విడుదల చేసిన 20 లక్షల నిధులతో పలు కాలనీలలో రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టు ఇతర పనులు ప్రారంభమయ్యాయన్నారు. అలాగే వచ్చే కౌన్సిల్ సమావేశంలో కూడా మరిన్ని నిధులు విడుదల చేయాలన్నారు. ప్రధానంగా అర్బన్ కు చెందిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్పెషల్ ఫండ్ విడుదల చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే తాను అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, పసునూరి రాము, మఠం పవన్ బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీమా దరఖాస్తులో వివరాల నమోదు పక్కాగా ఉండాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాలు అందరికీ చేరవేయాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల



.రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 20, (జనంసాక్షి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా బీమా దరఖాస్తులో వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు,అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కుటుంబాల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు.వేములవాడ అర్బన్ మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ, సిరిసిల్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆయా కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు.రిజిస్టర్లు ఏర్పాటు చేసి దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేయగా,పరిశీలించి.. ఎందరు నమోదు చేసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్లో బీమా వివరాలు నమోదు చేస్తుండగా, పరిశీలించి.. మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యేందుకు ఎంత సమయం పడుతుందో ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు డిసెంబర్ 19 వరకు కొనసాగు తాయన్నారు.అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఉన్నాయని వివరించారు. బీమా వివరాల నమోదు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. అర్జీదారు లు రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని సూచించారు. అన్ని ప్రత్యేక కేంద్రాల్లో బీమా వివరాలు, నామినీ వివరాలు పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఆమె వెంట వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, నోడల్ అధికారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల 23వ వార్డు సభ్యురాలు ఆడెపు చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు జయంత్, మహేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా

18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న వారు అర్హులు
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి)ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆపద సమయంలో అండగా నిలవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలోని 4వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. బీమా పథకం పోస్టర్లు, కరపత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ ఐదు లక్షల జీవిత బీమా అందించడమే ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమన్నారు.రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.భూమి, ఆస్తులు లేని కుటుంబాలకు సైతం జీవిత బీమా భరోసా కల్పించాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని, కుటుంబంలో ఎవరిని ప్రధాన సభ్యుడిగా ఎంపిక చేసుకోవాలో వారే నిర్ణయించుకోవచ్చన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ తో హెల్ప్ డెస్క్ వద్ద పేర్ల నమోదు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలను సైతం గుర్తించి పథకంలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,రాష్ట్రానికి చెందిన అన్ని కుటుంబాల వారు తమ పరిధిలోని ప్రత్యేక నమోదు కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని సూచించారు. డిసెంబర్ 19వ తేదీ వరకు శిబిరాలు నిర్వహిస్తా మన్నారు.బీమా ఎవరి పేరిట ఉండాలి నామినీ ఎవరు ఉండాలో నిర్ణయం తీసుకోవాలని, నామినీ ఒక్కరు లేదా ఎందరు అయినా పెట్టుకోవచ్చని తెలిపారు. 18 నుంచి 59 ఏండ్ల వయసు వారు అర్హులని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ కు మెసేజ్ వస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, నోడల్ అధికారి,డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మెప్మా ఏపీ మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఈడీఎం శ్రీనివాస్,కౌన్సిలర్లు తోట రాజు, కొండ రాజశేఖర్,అన్నారం శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ఏ ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోవద్దని సర్ గడువు పొడిగింపు

ఆర్డివో కే.ఎస్.బి. కుమారి



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)షెడ్యూల్ ను ఎన్నికల సంఘం మరొక సారి పొడిగించినట్లుగా శుక్రవారం వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష నేతల సమావేశంలో ఆర్డీఓ కె.ఎస్.బి.కుమారి తెలిపారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు కోల్పోవద్దన్న ఉద్దేశ్యంతో సర్ గడువును పొడిగించడం జరిగిందని,ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగపరుచుకొని ఓటు హక్కు పొందాలన్నారు.ఓటర్ల జాబితాపై క్లెములు ,అభ్యంతరాల స్వీకరణ,వాటి పరిష్కారానికి గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించడం జరిగిందని,సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత డిసెంబర్ 22 న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు ఆమె తెలిపారు. ఓటర్ల గుర్తింపునకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫామ్‌లను నవంబర్ 18 నుంచి నవంబర్ 30 లోపు పంపిణీ చేసి,పూర్తి చేసిన ఫామ్‌లను తిరిగి సేకరించబడుతయాన్ని ,ఆ ఎన్యూమరేషన్ ఫారల పరిష్కా రాన్ని డిసెంబర్ 10 నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నా రు.వేములవాడ నియోజక వర్గంలో మొత్తం 2,29,132 ఓటర్లలో 26,809 మంది ఓటర్లు అనర్హులుగా తేలరనీ ఇందులో 6,759 మంది చనిపోయిన వారు,10,474 మంది పర్మనెంట్ గా షిఫ్ట్ అయినవారు,5,045 మంది డబుల్ ఓటర్లుగా,4101 ఓటర్లు ఆబ్సెంట్ గా ,430 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు.ఇందులో అర్హులు ఉండి తప్పిపోయిన ఓటర్లు మీ ఏరియా బీఎల్ఓ, బీఎల్ఏల ద్వార ఓటు నమోదు చేసుకోవాలని,సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సంపూర్ణంగా,పారదర్శకంగా ఓటరు నమోదుకు భాగస్వాములు కావాలన్నారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు పొలాస నరేందర్, మైలారం రాము,చింతల కోటి రామస్వామి గౌడ్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ



ముస్తాబాద్ నవంబర్ 20 (జనం సాక్షి)ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆపద సమయంలో అండగా నిలవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా వివిధ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బీమా పథకం పోస్టర్లు, కరపత్రాలను, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ చైర్మన్ కొండం రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి, గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు, ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సడిమెల బాలయ్య, డైరెక్టర్ పోచమ్మల వనిత, ఆత్మ డైరెక్టర్ కొండల్ రెడ్డి, పాల్గొన్నారు

కల్లూరి వెంకవ్వ మృతికి పలువురి సంతాపం



గంభీరావుపేట నవంబర్ 20 జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 36వ కౌన్సిలర్ కల్లూరి రేణుక రాజు తల్లి కల్లూరి వెంకవ్వ ఇటీవల మృతి చెందడంతో పలువురు నాయకులు, ప్రముఖులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారుఈ సందర్భంగా మున్నూరు కాపు తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షులు కూర సురేష్, జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బొప్ప దేవయ్య, "జనం సాక్షి "గంభీరావుపేట మండల రిపోర్టర్ పల్లె శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, మున్నూరు కాపు మాజీ మండల అధ్యక్షులు బోయనగారి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేశట్టి శేఖర్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

చలి నుండి రక్షణ ఇచ్చిన చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు



ముస్తాబాద్ నవంబర్ 20 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్లేని మాధవి వెంకటేశ్వర్ రావు గారి కుమారుడైన సాయిరాం గారి జన్మదిన సందర్భంగా చిప్పలపల్లి గ్రామంలోని 45 మంది నిరుపేదలు వృద్ధులు వికలాంగులకు 45 బ్రాకెట్స్ పంపించడం జరిగింది చిప్పలపల్లి గ్రామంలో సాయిరాం గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది గ్రామ సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ కొమ్మాట్ రాజమల్లు ఉప సర్పంచ్ గాడిచర్ల రామచంద్ర కొమ్మట్ అంజలి, సిల్వేరు, స్వామి బొమ్మ ,సతీష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వృద్ధులు వికలాంగులు వారి మాటలు చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు చలి నుండి కాపాడిన మనిషి రూపంలో దేవుడు వచ్చి చలిలో వణికిపోతున్న వృద్ధులను గమనించి దుప్పట్లు పంపిణీ చేయడం వారి కుటుంబం ఎప్పటికీ ఆరోగ్యంతో చల్లగా ఉండాలని దీవెనలు ఇచ్చారు.

మేరా యువ భారత్ ఆధ్వర్యంలో క్రీడలు



మల్యాల నవంబర్ 20 (జనం సాక్షి) మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో మై భారత్ జగిత్యాల మల్యాల బ్లాక్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు.కబడ్డీ వాలీబాల్ 20 టీములు పాల్గొన్నాయి.శుక్రవారం కబడ్డీ వాలీబాల్ క్రీడలను నిర్వహించామని,శనివారం తక్కలపల్లి హైస్కూల్లో అథ్లెటిక్స్ నిర్వహించబోతున్నామని నిర్వాహకులు తెలిపారు.నషాముక్తు భారతం నిర్మాణం అవ్వాలంటే యువతే ముఖ్యమని,యువత మొత్తం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటే క్రీడల్లో నిమగ్నమై వికసిత భారత్లో భాగస్వామ్యులు కావాలని బాధ్యత గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మై భారత్ యూత్ వాలంటీర్ మల్యాల రాకేష్,యువత విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త నాయకత్వం.. నూతన ఉత్సాహం

ముదిరాజ్ యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



గన్నేరువరం, నవంబర్ 20 (జనంసాక్షి):గన్నేరువరం మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా శుక్రవారం జరిగింది. యువతను ఒక్కతాటిపైకి తెచ్చి, సేవా కార్యక్రమాల్లో ముందుండేందుకు నూతన కమిటీ సిద్ధమైంది. నూతన కార్యవర్గ సభ్యులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన ప్రతి ఒక్కరికీ యూత్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో యూత్ మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షునిగా దానవేణి పర్శరాములు, ఉపాధ్యక్షునిగా కూన కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగనవేణి అభిలాష్, కోశాధికారిగా బోయిని మల్లేశం, కార్యదర్శిగా బోయిని అరవింద్, రైటర్ గా గరిగే మధు, ముఖ్య సలహాదారుగా రంగనవేణి సాయికుమార్, కార్యవర్గ సభ్యులుగా రాఘుల శ్రీనివాస్, కుంభం సురేష్, రంగనవేణి హరీష్, గువ్వ నవీన్, కూన శివ లను ఎన్నుకున్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. తనను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్షుడు దానవేణి పర్శరాములు కృతజ్ఞతలు తెలిపారు. యువతను ఒక్కతాటిపైకి తెచ్చి, గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ముదిరాజ్ యూత్ ను ముందు వరుసలో నిలుపుతామని అన్నారు. పెద్దల సూచనలు, సలహాలతో, సభ్యులందరి సహకారంతో యూత్ ను మరింత బలోపేతం చేస్తామని, పేదలకు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తామని తెలిపారు.

పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



ముస్తాబాద్ నవంబర్ 20(జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కూర సావిత్రి భర్త దేవయ్య ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన దేవయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, మాజీ వైర్మన్ శీలం జనాభాయ్, బిఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షులు దబ్బెడ రేణుక, ఆ కుటుంబాన్ని పరామర్శించారు

నిధులు మంజూరైనా కదలని పనులు

రూ. 77 కోట్ల బ్రిడ్జి నిర్మాణానికి ఏడాదైనా దక్కని మోక్షం

రూ. 32 కోట్ల రోడ్డు పనులను కంకర పోసి వదిలేసిన వైనం



గన్నేరువరం, నవంబర్ 20 (జనంసాక్షి): గన్నేరువరం మండలంలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినప్పటికీ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా రహదారి మరియు బ్రిడ్జి నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏడాది గడిచినా బ్రిడ్జికి శంకుస్థాపనకు నోచుకోలేదు గన్నేరువరం నుండి ఎలగందల వరకు బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 77 కోట్ల నిధులను మంజూరు చేసింది. అయితే నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు కనీసం శంకుస్థాపన కూడా జరగకపోవడం గమనార్హం. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే తమ ప్రయాణ కష్టాలు తీరుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగులుతోంది. కంకర పోసి వదిలేసిన రోడ్డు పనులు మరోవైపు గన్నేరువరం నుండి మైలారం మీదుగా బెజ్జంకి మండలం బేగంపేట వరకు రెండేళ్ల క్రితం రూ. 32 కోట్ల కేంద్ర నిధులతో చేపట్టిన రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనుల్లో వేగం తగ్గింది. రోడ్డు పై అక్కడక్కడ కంకర పోసి పనులను మధ్యలోనే వదిలేయడంతో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒకవైపు బ్రిడ్జి పనులు మొదలుకాక, మరోవైపు రోడ్డు పనులు పూర్తికాక మండల కేంద్రానికి సరైన రవాణా సౌకర్యం లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రూ. 77 కోట్ల బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే కంకర పోసి వదిలేసిన రూ. 32 కోట్ల రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రజలు ఉపయోగించుకోవాలి


కెవిఐసి కోఆర్డినేటర్ సంజీవరావు



మంథని, నవంబర్ 20, (జనంసాక్షి) : ఖాదీ పరిశ్రమల గ్రామీణ పరిశ్రమల ద్వారా సూక్ష్మ, లఘు, మధ్యతర పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు ముందుకు వస్తే వారికి సబ్సిడీతోపాటు రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా స్థాయి లో మంథని మండలం సూరయ్యపల్లి లో కుమ్మర వృత్తిపై కెవిఐసి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం శుక్రవారం జరిగిన ముగింపు సమావేశానికి కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల ద్వారా వివిధ వృత్తుల కు సబ్సిడీతో రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని ఈ అవకాశాల్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కుమ్మర కులవృత్తి పై పది రోజులపాటు శిక్షణ పొందిన యువతి యువకులు మంచి నైపుణ్యంతో కుల వృత్తి తో చేసే మట్టి పాత్రలను వినియోగించుకొని వివిధ వ్యాధుల నుండి కాపాడు కోవాలని అన్నారు. ప్లాస్టిక్ అల్యూమినియం పాత్రలతో పలు వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నందున మట్టి పాత్రలను ఉపయోగించి వ్యాధుల నివారణకు ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కె. శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆషాడపు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటికనపల్లి రవీందర్, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రేణుక, కుమ్మర కులవృత్తి శిక్షణ దారుడు రాతిపల్లి నాగేష్, రేపాక శంకర్ ,కల్పచర్ల రాజేందర్, రేపాక రాములు , వెంకటేష్, మల్లయ్య, ఇందారపు రాజు ,రవళి, కనకతార , శ్యామల, రాధ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కథలాపూర్ నవంబర్ 20 (జనం సాక్షి)కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.ఐదు లక్షల జీవిత బీమా అందించడమే ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. భూమి, ఆస్తులు లేని కుటుంబాలకు సైతం జీవిత బీమా భరోసా కల్పించాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని, కుటుంబంలో ఎవరిని ప్రధాన సభ్యుడిగా ఎంపిక చేసుకోవాలో వారే నిర్ణయించుకోవచ్చని సూచించారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ తో హెల్ప్ డెస్క్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలను సైతం గుర్తించి పథకంలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ₹10 లక్షల వరకు వైద్య సహాయం, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని వివరించారు. రైతులకు ₹20,650 కోట్లకు పైగా రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ లాంటి పథకాలు ప్రజా ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి ₹ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.బీసీలకు సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కుల గణన చేపట్టి దేశానికి రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు సైతం మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

నిరుపేద దివ్యాంగులకు అండగా గంగుల కమలాకర్

సొంత ఖర్చులతో ఐదుగురికి ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ



కరీంనగర్ టౌన్, నవంబర్ 20, (జనం సాక్షి)నిరుపేద దివ్యాంగులకు అండగా నిలుస్తూ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో అవసరమైన వాహనాలను కొనుగోలు చేయలేని ఐదుగురు దివ్యాంగులకు తన సొంత డబ్బులతో ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిళ్లను అందజేశారు.కరీంనగర్‌లోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో శివ కిషోర్, మాధవి, లచ్చయ్య, పోచమల్లు, శివలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా ప్రయాణించేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలను, దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన వంతుగా వ్యక్తిగతంగా చేయూత అందించడం సంతోషంగా ఉందన్నారు. సైకిళ్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు నిర్ణయం మహిళా భద్రతకు ముప్పు

దోషులకు బెయిల్ ఇవ్వడంపై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలి

పిఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి



గోదావరిఖని, జనంసాక్షి :గుజరాత్ బిల్కిస్ బానో కేసులో దోషులుగా తేలిన ఇద్దరికి బెయిల్ ఇవ్వడం, జీవిత ఖైదు శిక్షను సుప్రీంకోర్టు సస్పెండ్ చేయడంపై ప్రగతిశీల మహిళా సంఘం తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తం చేస్తున్నది. ఈ నిర్ణయం న్యాయానికి గొడ్డలిపెట్టు వంటివి. బెయిల్‌కు సుప్రీం కోర్టు కారణాలు అస్పష్టంగా, తగిన వివరణ లేకుండా ఉన్నాయని పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి అన్నారు.ఒక దోషికి ఉన్న శారీరక వైకల్యం ఎంత తీవ్రంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదని, మరో దోషి పేరును ఎఫ్ ఐ ఆర్‌లో ఆలస్యంగా చేర్చడంపై వివరణ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ కారణాలు జీవిత ఖైదు శిక్షను సస్పెండ్ చేయడానికి సమర్థనీయమైనవి కావని అన్నారు. గతంలో ఇదే కేసులో దోషులకు శిక్షా మినహాయింపు ఇవ్వాలన్న గుజరాత్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది తాజా న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్కిస్ బానోకు న్యాయం చేయడం అనేది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన అంశం కాదని, దేశంలోని మహిళల గౌరవం, భద్రత, న్యాయ హక్కులకు సంబంధించిన విషయమని స్పష్టం చేస్తున్నాం బిల్కిస్ బానోకు, ఆమె కుటుంబానికి అండగా నిలుస్తామని, ఈ నిర్ణయాన్ని సవాలు చేసేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషుల్లో ఇద్దరి జీవిత ఖైదు శిక్షలను సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు దిగ్భ్రాంతికరమని, ఆమోదయోగ్యం కాదని తెలియజేస్తున్నాం బాధితురాలు బిల్కిస్ బానో వాదనను కోర్టు వినాలని, ప్రస్తుత ఉత్తర్వులను ఉపసంహరించుకుని ఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2002 గుజరాత్‌లో జరిగిన మత హింసాకాండ సందర్భంగా గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేయడంతో పాటు, ఆమె కుటుంబానికి చెందిన 14 మందిని హిందూత్వ మతోన్మాద మూకలు హత్య చేశాయని ప్రగతిశీల మహిళా సంఘం గుర్తు చేస్తున్నది, న్యాయం కోసం బాధితురాలు సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చిందని, అయినప్పటికి ప్రభుత్వం, న్యాయవ్య వస్థ నుంచి వరుసగా నేరస్తులకు అనుకూలమైన ఫలితాలు వెలువడిన కారణంగా బాధితులురాలికి న్యాయం జరగకుండా పోయిందని విమర్శిం చింది. 2022లో గుజరాత్ ప్రభుత్వం ఈ కేసులో దోషులుగా తేలిన మొత్తం 11 మంది విడుదల చేయడం సిగ్గుచేటని గుర్తించింది. జైలు నుంచి బయట కు వచ్చిన దోషులకు సంఘ్ పరివార్ శక్తులు పూలమాలలు వేసి స్వాగతం పలకడాన్ని గుర్తు చేస్తున్నది.తాజాగా ఇద్దరికి సుప్రీంకోర్టు ఇచ్చిన శిక్షలను సస్పెండ్ చేస్తూ బీజేపీ పాలనలో మైనారిటీలు అణగారిన వర్గాలపై రాజ్య ప్రేరేపిత హింసకు అనుకూలమైన వాతాబ వరణం నెలకొంటోంది. కేసులో చోటుచేసు కుంటున్న పరిణామాల గురించి బిల్కిస్ బానోకు సమాచారం ఇవ్వకపోవడం న్యాయ వ్యవస్థను అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానానికి నిదర్శనం. బాధితురాలి గౌరవానికి, ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే చర్యగా అభివర్ణించింది. మతం, కులం, లింగం తదితర గుర్తింపుల ఆధారం గా ప్రజలపై వివక్ష, అణచివేత, దాడులు భారత సమాజంలో పెరుగుతునా ్నయని, వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. మోడీ ప్రభుత్వం వాగ్దానం చేసిన నూతన భారతదేశంలో బాధితులకు న్యాయం అందడం లేదని, మహిళలపై నేరాలకు పాల్పడే నేరస్తులు స్వేచ్ఛగా తిరిగేందుకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బిల్కిస్ బానోకు న్యాయం జరిగే వరకు ఆమెకు అండగా నిలుస్తామని స్పష్టం చేస్తున్నాం బాధితురాలి వాదనను వినాలని, ఇద్దరు దోషుల శిక్షలను సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, బిల్కిస్ బానోకు న్యాయం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నదని జ్యోతి తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాలు అందరికీ తెలియజేయాలి



నిరుపేదలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి

తంగళ్ళపల్లి, నవంబర్ 20, జనం సాక్షి.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఏఎంసీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా రక్షణ లభిస్తుంది. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచే గొప్ప పథకం. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ తమ పేర్లు కుటుంబ జీవిత బీమా నమోదు చేసుకొని నామిని పేరు కూడా నమోదు చేసుకోవాలని తెలిపారు. దీనికిగాను ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఎలాంటి జిరాక్సులకు, ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేని గొప్ప పథకం అని అన్నారు.రైతు బీమా అయితే ఏ విధంగా భూమి ఉన్న రైతులకు ఉపయోగపడుతుందో భూమి లేని నిరుపేదలకు ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గొప్ప వరమనే కొనియాడారు. మండలంలోని ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రక్రియను డిఆర్డిఓ లక్ష్మీనారాయణ, ఇన్చార్జి డిపిఓ వీరభద్రయ్యలు హెల్ప్ డెస్కుల ను పరిశీలించారు. రిజిస్టర్లు ఏర్పాటు చేసే దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేయాలని వివరించారు. భీమా దరఖాస్తుల్లో వివరాలు పక్కగా నమోదు చేయాలని,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగేల రాజు, ఏం సి డైరెక్టర్లు పయ్యావుల శ్రీకాంత్, షేక్ ఇక్బాల్,ఎంపీడీవో దొంతుల రమేష్, ఎంపీ ఓ మీర్జా అష్ఫల్ అహ్మద్ బేగ్, ఆర్ ఐ, సాయి కృష్ణ, జిపిఓ ఆంజనేయులు,సెక్రటరీ సమీర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ క్లబ్‌లో ఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తుల స్వీకరణ



కరీంనగర్ టౌన్, నవంబర్ 20, (జనం సాక్షి)ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి సంబంధించి కరీంనగర్‌లోని అంబేద్కర్ క్లబ్‌లో 30వ, 53వ డివిజన్ల లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు కల్లెపల్లి శారద బాలరాజ్, శ్వేత రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ మల్లేశ్వరి, వార్డు అధికారులు మహేందర్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి సంఘాల భవన నిర్మాణాలకు రూ.30 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు

గంగుల కమలాకర్ ప్రతిపాదనతో నిధులు మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



కరీంనగర్ టౌన్, నవంబర్ 20, (జనం సాక్షి)కరీంనగర్ లోని మూడు వృత్తి సంఘాల భవన నిర్మాణాలకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రతిపాదన మేరకు ఒక్కో సంఘానికి రూ.10 లక్షల చొప్పున కేటాయించారు. తీగలగుట్టపల్లిలోని నాయీ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణ పనుల కోసం రూ.10 లక్షలు, ఐటీ టవర్ పక్కన ఫోర్ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్‌కు రూ.10 లక్షలు, ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన నివాసంలో ఆయా సంఘాల బాధ్యులకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు గంగుల కమలాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే లక్ష్యమన్న సర్పంచ్ మంజుల రాజు



రుద్రంగి, నవంబర్ 20 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని అడ్డాబోర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ బీమా పత్రాల నమోదు కార్యక్రమం జరిగింది.సర్పంచ్ మంజుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పేర్లను నమోదు చేయించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల రాజు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఈ బీమా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గ్రామంలో ఏ ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించి పత్రాల నమోదు చేయిస్తామని ఆమె తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చిన విషయంలో ఘర్షణ

దంపతులపై కర్రతో దాడి



ఇల్లంతకుంట, నవంబర్ 20 (జనంసాక్షి): చిక్కుడువానిపల్లి గ్రామంలో వరి కొయ్యలు కాల్చిన విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి.అదే గ్రామా నికి చెందిన లాల రమేష్ తన వరి పొలంలో వరి కొయ్యలను కాల్చగా, పక్కనే ఉన్న మామిడి చెట్టుకు మంటలు అంటుకున్నాయి. దీంతో మామిడి చెట్టు యజమాని కంకటి మొండయ్య, అతని భార్య మనెవ్వ కలిసి గురువారం రాత్రి 7 గంటల సమయంలో రమేష్ ఇంటికి వెళ్లి ఈ విషయమై గొడవకు దిగారు. ఈ క్రమంలో మొండయ్య కర్రతో రమేష్‌తో పాటు అతని భార్య మంగపై దాడి చేయడంతో వారిద్దరికీ గాయాలయ్యాయి. ప్రస్తుతం రమేష్ సిరిసిల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిన డిపిఓ జగదీశ్వర్



సైదాపూర్ నవంబర్ 20 (జనం సాక్షి) సైదాపూర్ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా పంచాయితీ అధికారి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇందిరమ్మ కుటుంబ ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు ఈ పథకంలో లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు గతంలో ఎక్స్ గ్రేసియా వంటి ఆర్థిక సహాయాలు భూమి కలిగిన రైతులకు మాత్రమే పరిమితం అయ్యేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఏ వృత్తిలో ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా కల్పిస్తుందన్నారు ఈ ఫారం గ్రామపంచాయతీ వద్ద ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఎంపీవో బషీరుద్దీన్ ఉప సర్పంచ్ నవీన్ వార్డు నంబర్లు తదితరులు పాల్గొన్నారు

ఆచన్ పల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రీన్ మ్యాట్ల పంపిణీ



బోధన్, నవంబర్ 20 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి మాజీ అధ్యక్షులు ఇల్తెపు శంకర్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి అధ్వర్యంలో శుక్రవారం యోగ గ్రీన్ మ్యాట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య వైద్య పరంగా సేవలు అందించే విధంగా లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటామన్నారు. మండల విద్యాశాఖ అధికారిని రాజీమంజుష, ఉపాధ్యాయుల కోరిక మేరకు మండలంలోని మిగతా 11 ప్రభుత్వ పాఠశాలలకు సైతం యోగా గ్రీన్ మ్యాట్లను ఇవ్వడానికి క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. పేద విద్యార్థులకు ఎల్లవేళలా లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య రవి, ఎంఈఓ రాజీ మంజూష, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్ పటేల్, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లే రమేష్, హున్స సహకార సంఘం చైర్మన్ మందర్న రవి, పీఆర్టియు మండల ఆధ్యక్షులు కల్లూరి శంకర్, కార్యదర్శి లక్ష్మణ్, క్లబ్ అధ్యక్షులు వై దుర్గారావు, కార్యదర్శి కేవీ రమణారెడ్డి, కోశాధికారి, ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన యోగా సాధన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.

అమలాపురంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో కరీంనగర్ సిబ్బంది విశేష సేవలు

విద్యుత్ ఉద్యోగులు, ఐదు కాంట్రాక్టర్ బృందాలకు ఎస్ఈ విజయేందర్ రెడ్డి సన్మానం



కరీంనగర్ టౌన్, నవంబర్ 20 (జనం సాక్షి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలాపురం ప్రాంతంలో అర్ణబ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్ల మరమ్మతులు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో విశేష సేవలందించిన టీజీఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ సిబ్బంది, ఐదు కాంట్రాక్టర్ బృందాలను ఘనంగా సన్మానించారు.2026 అక్టోబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు కరీంనగర్ సర్కిల్ నుంచి నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఐదు కాంట్రాక్టర్ బృందాలు అమలాపురం ప్రాంతంలో పునరుద్ధరణ పనుల్లో పాల్గొన్నాయి. తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తీసుకురావడంలో సమర్థవంతంగా పనిచేశాయి.ఈ సందర్భంగా కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. విజయేందర్ రెడ్డి నోడల్ అధికారి రవి (ఏడీఈ /హెచ్‌టీ/కరీంనగర్), కాంట్రాక్టర్ బృందాల ప్రతినిధులు ప్రవీణ్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్, రామ్‌రెడ్డి, నవీన్‌లను ఘనంగా సన్మానించి అభినందించారు.విపత్కర పరిస్థితుల్లోనూ అంకితభావం, సమన్వయంతో పనిచేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విద్యుత్ సేవలను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బంది, కాంట్రాక్టర్ల సేవలు అభినందనీయమని ఎస్ఈ విజయేందర్ రెడ్డి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కే. ఉపేందర్ (డీఈ టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్, కరీంనగర్), ఏడీఈలు, ఏఈలు, విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన నగరపాలక సంస్థ అత్యవసర సర్వసభ్య సమావేశం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 20 (జనంసాక్షి) : కరీంనగర్ నగరపాలక సంస్థ అత్యవసర సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం నగర ప్రథమ పౌరులు మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో 10 ఎజెండా అంశాల పై చర్చించి పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సర్వ సభ్య సమావేశం ప్రశ్నోత్తరాల సమయంలో పాలకవర్గ సభ్యులు పలు రకాల ప్రజా సమస్యలను సభ దృష్టికి తేవడం జరిగింది. మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వాహణ, కుక్కలు, కోతుల బెడద, అంతర్గత రహదారుల విస్తరణ మరమ్మతులు, భువన్ సర్వే, ప్లాస్టిక్ నిర్మూలన, ఎల్ నినో, ఇంకుడు గుంతలు తదితర అంశాలు, సమస్యల పై సుదీర్ఘంగా సభలో చర్చించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను సావధానంగా విన్న మేయర్ కొలగాని శ్రీనివాస్, వాటి పరిష్కారం పై తక్షణమే దృష్టి సారించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పెరిగిన నగర విస్తీర్ణం, జనాభా ప్రకారం పారిశుధ్య కార్మికులను పెంచేందుకు సీడీఎంఏ నిబంధనలను పాటిస్తూ.. నియామక ఆమోదం కోసం సభలో తీర్మాణం చేశారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవడం, నీటి వృధాను అరికట్టేందుకు నీటిని వృధా చేస్తే 500 నుండి 1000 రూ. జరిమానా విధించేందుకు తీర్మాణం ప్రవేశపెట్టి సభ్యులు ఆమోదం తెలిపారు. కరీంనగర్ ను ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా మార్చేదిశగా ప్లాస్టిక్ నివారణ చర్యలో భాగంగా ఫంక్షన్ హాల్స్ ఇతర చోట్ల ప్లాస్టిక్ వాడకం పై 5 వేల నుండి 25 వేల రూపాయిల జరిమానా విధించేందుకు తీర్మాణం ప్రవేశపెట్టి సభ్యులు ఆమోదం తెలిపారు. నగర నీటి సరఫరా లీకేజీలను అరికట్టేందుకు గతంలో ఉన్న లీకేజీ లేబర్లను తొలగించిన నేపథ్యంలో మళ్లి తిరిగి వారినే లీకేజీ లేబర్లుగా తీస్కునేందుకు 55 మందిని 4 మాసాల పాటు నియమించుకునేలా తీర్మాణం చేసి ఆమోదించారు. నగర వ్యాప్తంగా వార్డు కార్యాలయాల నిర్మాణం, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా నగరంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేసేందుకు సభలో తీర్మాణాలు ప్రవేశపెట్టి సభ్యులు ఆమోదం చేశారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రాబోయే రోజుల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా అత్యవసర సర్వ సభ్య సమావేశంలో పలు నిర్ణయాల పై పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్య దోరణితో నీటిని ఎవరైనా వృధా చేస్తే 500 నుండి 1000 రూ. జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో నీటిని ఒడిసి పట్టేందుకు నగరపాలక సంస్థ ఇంకుడు గుంతల నిర్మాణం కు శ్రీకారం చుట్టనుందని తెలిపారు. నగర వ్యాప్తంగా ఇంకుడు గుంతలను ప్రభుత్వ కార్యాలయాల స్థలాలు, మందిరాలు, గుడులు, అంగన్ వాడి, ప్రభుత్వ పాఠశాలలు, సంఘ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు తదితర ప్రాంతాల్లో నిర్మాణం చేసేందుకు సర్వ సభ్య సమావేశం లో తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. నగరంలో వీది దీపాల నిర్వాహణ కోసం కొత్తగా లైట్ల కొనుగోలు కోసం 70 లక్షలతో ఒకటి, 95 లక్షలతో మరోకటి 5 సంవత్సరాల వారంటీతో టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నగరంలో చేయుత పెన్షన్ల కింద మొత్తం 6 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని ఇందులో 3812 పెన్షన్ మంజూరు పత్రాలు అందించామని తెలిపారు. త్వరలోనే ఇంకా కొన్ని పెన్షన్ మంజూరు పత్రాలు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గం సభ్యుల,కోఆప్షన్ సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు

సాలూరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



బోధన్, నవంబర్ 20 (జనంసాక్షి) : సాలూర మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న పథకాలలో భాగంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సాలూర గ్రామపంచాయతీ అవరణలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రారంధించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతీ కుటుంబానికి ఒక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయడం బీద కుటుంబాలకు ఎంతో దోహదపడుతుందన్నారు. లాభం చేపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను అవిష్కరించారు. ఈ పథకం ద్వారా కుటుంబ యజమానికి ఐదు లక్షల జీవిత బీమా వర్తిస్తుందని ఆందోళన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లే రమేష్, మాజీ చైర్మన్ అల్లే జనార్ధన్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



ప్రయోజనాలు అందించా లని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం నూతన సామాజిక భద్రతా పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన పింఛన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాలకు ప్రతి నెలా ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు తమ వివరాలు, అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, సామాజిక భద్రతా పింఛన్ల వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పింఛన్ సొమ్మును వారి అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీవో, తహసీల్దార్, స్థానిక మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ కౌన్సిలర్లు సర్పంచులు ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లను పంపిణీ చేసిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



బోధన్, నవంబర్ 20 (జనంసాక్షి) :
బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం చేయూత పెన్షన్లను బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. పట్టణంలోని 810 మందికి నూతన చేయూత పింఛన్ పత్రాలను, అలాగే 68 మందికి రూ. 2 కోట్ల 68 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలతో పాటు ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వమే పూర్తి ప్రీమియం చెల్లించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ద్వారా సంపాదించే వ్యక్తికి ఏదైనా ఆపద జరిగితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి గారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ కాహేర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ, పట్టణ అధ్యక్షులు దాము, నాయకులు శరత్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, తాహశీల్దార్, మున్సిపల్ ఏఈ, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



అంజన్నకు భద్రాచలం నుంచి పట్టు వస్త్రాలు

మల్యాల నవంబర్ 20 (జనం సాక్షి)
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం తరపున శ్రీ ఆంజనేయ స్వామివారికి శుక్రవారం పట్టువస్త్రాలను తీసుకురాగా దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, సంప్రదాయబద్ధంగా ఎదుర్కొని స్వామివారి సన్నిధికి తీసుకువచ్చి సమర్పించారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానమునందు సుమారు 60 సంవత్సరాల అనంతరం నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి చందనోత్సవము మహా సంప్రోక్షణ మహోత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి నిజరూప దర్శనం శుక్రవారం ప్రారంభమైంది.ఆలయ ఈవో అంజనారెడ్డి అధికారులు అర్చకులు వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.

నర్మాలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రారంభం..

గంభీరావుపేట నవంబర్ 20 జనం సాక్షి:
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్, చాత్ర బోయిన అర్చన ఎంపీడీవో రాజేందర్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాగుల మహేందర్, మండల కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాజబోయిన నాగయ్య, చాత్రబోయిన మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల రవీందర్ హాజరయ్యారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





అభాగ్య బాలికకు అండగా కేకే మహేందర్ రెడ్డి

గంభరావ్ పేట నవంబర్ 20 జనం సాక్షి
గంభీరావుపేటకు చెందిన వర్షశ్రీ పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వ సహకారంతో రూ.1.20 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వీల్‌చైర్‌ను మంజూరు చేయించారు. గురువారం స్థానిక సర్పంచ్ మల్లు పద్మ, ఏఎంసీ చైర్మన్ హమీద్, పీఏసీఎస్ చైర్మన్ వేశాల వెంకట్ తదితరుల చేతుల మీదుగా వర్షశ్రీకి వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కళ్యాణ లక్ష్మిని అడ్డుకుంటున్న గ్రామస్థాయి నాయకులు

ఆర్టిఐలో వివరాలు కోరిన బాధితుడు

ఎడపల్లి, నవంబర్ 20 (జనంసాక్షి) :
ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన జిల్లారం అశ్విని అనే వివాహితకు కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేసే విషయంలో గ్రామస్థాయి నాయకులతో పాటు సంబంధిత అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన తాడెం సురేష్ శుక్రవారం సమాచార హక్కు చట్టం కింద వివరాలను ఎడపల్లి మండల తాసిల్దార్ దత్తాద్రినీ కోరారు. ఇప్పటికే ఈ విషయంలో బాధితుడు తాడేం సురేష్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తాడెం సురేష్ మాట్లాడుతూ, తన పెద్దమ్మ కుమార్తె అయిన అశ్వినికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ కల్యాణలక్ష్మి పథకం మంజూరులో అధికారులు జాప్యం చేయడం సరికాదన్నారు. అశ్విని ఈ పథకానికి అర్హురాలా కాదా అనే విషయాన్ని నిష్పక్షపాతంగా విచారించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అయితే వ్యక్తిగత కక్షతో తమ గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుంటూ పథకం అమలుకు ఆటంకం కలిగించడం సమంజసం కాదని ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి అర్హతను నిర్ధారించడంతో పాటు అశ్వినికి కల్యాణలక్ష్మి పథకం వర్తించేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తాడెం సురేష్ కోరారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టంలో కళ్యాణ లక్ష్మికి సంబంధించిన ఐడి ప్రస్తుత స్థితి ఏమిటి, దరఖాస్తులను స్వీకరించిన తేదీ, ప్రస్తుతం ఏ అధికారి వద్ద పెండింగ్లో ఉంది, దరఖాస్తు నిలిపివేతకు గల కారణాలు వంటి అంశాలతో మొత్తం 15 ప్రశ్నలతో కూడిన వివరాలను కోరుతూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

కార్పొరేషన్ లో ప్రజా సమస్యల పై గళమెత్తిన 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని

కార్పొరేషన్‌లో అవినీతి ఆరోపణలపై వివరణ ఇవ్వాలి..
మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి జరుగుతోందంటూ వివిధ పత్రికల్లో వరుసగా కథనాలు ప్రచురితమవుతున్నాయని, ఈ అంశంపై పాలకవర్గం, అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించకపోవడం పట్ల ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, అధికారులపై వస్తున్న ఆరోపణల విషయంలో మౌనం వహించడం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈ కథనాల్లో పేర్కొంటున్న అంశాలపై మేయర్ లేదా కమిషనర్ స్పందించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఆరోపణలు నిజమా, కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వడంతో పాటు అవసరమైతే విచారణ జరిపించి పారదర్శకమైన పాలన అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
మెడికల్ హెల్త్ ఆఫీసర్ నియామకం పై స్పష్టత ఇవ్వాలి..
కార్పొరేషన్‌లో పనిచేసిన మెడికల్ హెల్త్ ఆఫీసర్ సుమన్‌ను ఇటీవల తొలగించిన నేపథ్యంలో, ఆ స్థానంలో కొత్త అధికారిని ఎప్పటిలోగా నియమిస్తారో అధికారులు స్పష్టం చేయాలని కోరారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి కీలక బాధ్యతలు నిర్వహించే విభాగానికి పూర్తిస్థాయి అధికారి లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న వెల్నెస్ సెంటర్ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలుపాలని, భవన నిర్మాణం పూర్తయిన తర్వాత అక్కడ వైద్యుడిగా ఎవరిని నియమిస్తారు, ప్రజలకు వైద్య సేవలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయనే విషయాలపై అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
ఆసరా పెన్షన్ దరఖాస్తులను తిరిగి పరిశీలించాలి..
ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు అర్హులకు అధికారుల తప్పిదాల కారణంగా అన్యాయం జరుగుతోందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోగా, మరికొందరు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అనర్హులుగా పేర్కొంటూ వారి దరఖాస్తులను తిరస్కరించారని తెలిపారు. ఇలాంటి కారణాలతో నిజమైన అర్హులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవడం సరికాదన్నారు. సంబంధిత అధికారులు పెన్షన్ దరఖాస్తులన్నింటినీ మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే ప్రత్యేకంగా రీ-సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలని కోరారు. అధికారుల పొరపాట్ల వల్ల ఏ ఒక్క అర్హుడికి పెన్షన్ అందకుండా పోకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
7వ డివిజన్‌కు అదనంగా 4గురు పారిశుద్ధ్య కార్మికులు కేటాయించాలి..
7వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, సదాశివపల్లి ప్రాంతాలు విస్తీర్ణంలో పెద్దవిగా ఉండటంతో పారిశుద్ధ్య నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ప్రస్తుతం ఉన్న కార్మికులతో అన్ని ప్రాంతాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించడం కష్టంగా మారుతోందని తెలిపారు. కాలనీల విస్తీర్ణం, జనాభా, పారిశుద్ధ్య అవసరాలను పరిగణనలోకి తీసుకుని కొత్తగా నియమించనున్న పారిశుద్ధ్య కార్మికుల్లో నుంచి అదనంగా 4గురు కార్మికులను 7వ డివిజన్‌కు కేటాయించాలని కోరారు. దీనివల్ల వీధుల పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుతాయని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి, కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ ఆకుల నందిని కోరారు.



మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ
రుణాలు అందించాలి

కుటుంబ ఇందిరా జీవిత బీమా పథకంపై అవగాహన
ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ

నిజాంసాగర్, నవంబర్ 20:
నిజాంసాగర్ మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఐకేపీ ఆధ్వర్యంలో నవంబర్ నెల మండల సమాఖ్య కార్యవర్గ సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు నందాస్ కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై సమీక్ష నిర్వహించారు. అర్హత కలిగిన అన్ని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఆయా గ్రామ సంఘాల పనితీరుపై చర్చించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుటుంబ ఇందిరా జీవిత బీమా పథకంపై గ్రామ సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అలాగే ఈ నెల 26వ తేదీ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సమాఖ్య ఏపీఎం వి. ప్రసన్న రాణి సూచించారు.ఈ సమావేశంలో మండల ఏపీఎం, సీసీలు, మండల సమాఖ్య సిబ్బంది, వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెగడాపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

బోధన్, నవంబర్ 20 (జనంసాక్షి) : బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉపసర్పంచ్ షబ్బీర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆపద సమయంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రభుత్వానికి, ఇందుకు కృషి చేసిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.



జల సంరక్షణ ప్రతిజ్ఞ



సిరికొండ నవంబర్ 20 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఁ జూనియర్ కళాశాలలో నీటి ప్రాముఖ్యత,జల సంరక్షణ ఆవశ్యకతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు.
ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నీరే జీవనాధారమని, జలం లేనిదే జీవం లేదని, భూమిపై సమస్త జీవకోటి మనుగడకు నీరు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన సంపదల్లో నీరు అత్యంత విలువైనదని, ప్రతి నీటి బొట్టును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న జనాభా, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితులు భవిష్యత్తులో నీటి సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉందని అన్నారు .నీటిని పొదుపుగా వినియోగించడం, నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు, కుంటలు వంటి సంప్రదాయ నీటి వనరులను పరిరక్షించడం ద్వారా జల సంపదను విద్యార్థులు చిన్ననాటి నుంచే నీటి విలువను గుర్తించి, తమ ఇళ్లలో, పాఠశాలలో, పరిసర ప్రాంతాల్లో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, జల సంరక్షణకు రేపటి సమాజ నిర్మాతలుగా ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక జల సంరక్షణ ప్రతినిధిగా మారి తన కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు విద్యార్థులందరూ నీటిని వృథా చేయబోమని, ప్రతి నీటి బొట్టును పొదుపు చేస్తామని, జల వనరులను పరిరక్షిస్తామని, సమాజంలో జల సంరక్షణపై చైతన్యం కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం

రీజినల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించిన
పర్సనల్ విభాగాధిపతి: ఎండి.ఆసిఫ్

రామగిరి జనం సాక్షి :
ఆరోగ్యమే మహాభాగ్యము, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగాధిపతి ఎండి.ఆసిఫ్ అన్నారు.శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు అర్జీ త్రీ, ఏపీఏ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారులకు నిర్వహించిన, రీజినల్ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా గెలుపు కోసం మరింత పట్టుదలతో కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలిపారు.విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచడం అభినందనీయమని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పరిపూర్ణ చారి, కె.నరసింహ చారి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు భిక్కనూరు సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం
నూతన చైర్మన్:లింగాల రాజబాబు గౌడ్



భిక్కనూరు నవంబర్ 20 (జనంసాక్షి):
భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, భారతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లింగాల రాజబాబుగౌడ్ భిక్కనూరు ప్రాథమిక సహకార సంఘం నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈచైర్మన్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలు పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ఆయన కృషి పార్టీ పట్ట చూపిన అంకితభావాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం ఈబాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. భిక్కనూరు పట్టణ కేంద్రంలో భారతి ఫౌండేషన్ స్థాపించి పట్టణ కేంద్రంలో వారు చేసిన పలు అభివృద్ధి పనులు,సేవలను ప్రజలు గుర్తు చేసుకొని వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ రాజబాబు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో భిక్కనూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అంతేకాకుండా పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు రైతు సోదరులకు పట్టణ ప్రజలకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మల్లన్న ముఖ ద్వారం ప్రారంభోత్సవం

బాల్కొండ న్యూస్ 20 నవంబర్ (జనం సాక్షి)
నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోనేడు సుప్రసిద్ధ దేవస్థానం మల్లన్న ఆలయ ముఖద్వారం ప్రారంభొత్సవం..బాల్కొండ మండల కేంద్రంలో అతి పురాతన ఆరాధ్య పుణ్యక్షేత్రం మల్లన్న దేవలయం ముఖద్వారం కామన్ ఆలయ కమిటీ కొత్తూరు సాగర్ నేతృత్వంలో గ్రామపెద్దల ప్రజల సౌజన్యంతో ఏర్పాటు చేస్తూ స్థాపించారు ఈ సందర్భంగా మల్లన్న కమిటీ అధ్యక్షుడు కొత్తూరు సాగర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ .లటఇ అధ్యక్షులు ఏళ్ళె రాజేశ్వ మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుండి అలయనికి వచ్చే భక్తులకు అలయం ఆనవాళు తెలియజేసే క్రమంలో మంచి ఆలోచనచే.కామన్ ముఖద్వారం ఏర్పాటు చేయడం చాలా అభినందనియం అంటూ అలయకమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు అర్చకస్వామి దత్తు పంతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మగ పూర్ణిమకు 5 రోజులపాటు మల్లన్న జాతర ఉత్సవాలు జరుగుతాయని అందరికి శుభాలు కలగాలని అకక్షించారు జైమల్లన్న కు అంటూ ఈశ్వర నామస్మరణ చేశారు ఈ కార్యక్రమంలో బాల్కొండ గ్రామపెద్ద మనుషులు మల్లన్న కమిటీ సభ్యులు .పంచాయతీ వార్డ్ సభ్యులు లటఇ సభ్యులుమరియు పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ బరిగేడీ మల్లేష్ బండి మల్లేష్ థడ్ ఇతరులు ఆందోస్తవల్లో పాల్గొన్నారు

ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలి

100 మంది యువకులు బిజెపిలో చేరిక:మేడపాటి ప్రకాష్ రెడ్డి

బోధన్, నవంబర్ 20 (జనంసాక్షి) :
ఈ నెల 23వ తేదీ, సోమవారం ఇందూరులో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ హాజరవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపటి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని తన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కూలచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొని ఈ నెల 23న ఇందూరులో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రతో పాటు భారీ బహిరంగ సభకు బోధన్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మేడపాటి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో 100 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన యువకులకు నాయకులు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వంశీ సింగ్, జిల్లా కార్యదర్శులు పిల్లి శ్రీకాంత్, రాధా, వివిధ మండలాల అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, సరిన్, గంగాధర్, ఇంద్రకరణ్, సుదర్శన్, యోగేష్, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలకు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

తల్లి మీనాక్షి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేసిన డాక్టర్ అమరేశ్వర్



మెట్‌పల్లి, నవంబర్ 20 (జనం సాక్షి):
మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డు స్టేడియం సమీపంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు డాక్టర్ అమరేశ్వర్ ముందుకు వచ్చారు. తన తల్లి మీనాక్షి జ్ఞాపకార్థం పాఠశాలకు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను ఉచితంగా ఏర్పాటు చేయించారు.ఈ విద్యా సంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగునీటి సమస్యను స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఈ సమస్యను డాక్టర్ అమరేశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ ప్రతిరోజూ శుద్ధి చేసిన నీటిని తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ క్రమశిక్షణ, విలువలను అలవర్చుకోవాలని సూచించారు. శుద్ధి చేసిన నీటిని తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సంపాదించే వ్యక్తి మరణిస్తే..

- ఆ కుటుంబాన్ని ఇందిరమ్మ జీవిత బీమా ఆదుకుంటుంది..
- కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ..



గోదావరిఖని, జనంసాక్షి :
సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆదుకుంటుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. జవహర్ నగర్ , 54 వ డివిజన్, లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కు సంబందించి వివరాల నమోదు ప్రక్రియను స్థానిక కార్పొరేటర్ ముస్తాఫా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ 5.00 లక్షల బీమా రక్షణ ఉంటుందని అన్నారు. బీమా రక్షణ పొందడానికి వ్యక్తులు ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదని , ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని అన్నారు. రేషన్ కార్డు , ఆధార్ కార్డు , బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ ఇస్తే నగర పాలక సంస్థ సిబ్బంది ఆన్ లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. పద్దెనిమిది నుండి యాభయ్ తొమ్మిది లోపు వయస్సు ఉన్న స్త్రీ , పురుషులెవరైనా బీమాకు అర్హులేనని అన్నారు. నామినీ గా ఒకరి కంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులను కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ పథకంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకుని ఈ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గట్ల రమేష్ ,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ , తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలును ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

నిజాంసాగర్, నవంబర్ 20 (జనంసాక్షి):
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కార్యక్రమాన్ని నిజాంసాగర్ మండలం సుల్తాన్ నగర్ గ్రామంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పథకం అమలు విధానం, కుటుంబాలకు కలిగే ఆర్థిక భద్రతపై వివరించారు. ప్రతి అర్హ కుటుంబానికి జీవిత బీమా ద్వారా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుటుంబరావు, తహసీల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీఓ శివకృష్ణ, ఎంఈఓ తిరుపతి రెడ్డి, ఏపీఎం ప్రసన్న రాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజా పండరి, గ్రామ సర్పంచ్ బ్రహ్మం, బంజపల్లి సర్పంచ్ భీమ్ రావు, జీపీఓ శేఖర్, గ్రామ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు: మహమ్మద్ అలీ షబ్బీర్

ఘనంగా జాతీయ గ్రంథాలయ 59వ వారోత్సవాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ 59వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో, సమాజ అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి, సామాజిక అవగాహన పెరుగుతాయని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ప్రాధాన్యత తగ్గలేదని, యువత, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ గిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, పండ్ల రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు పెద్ద కొడప్గల్ విద్యార్థులు

పెద్ద కొడప్గల్ నవంబర్ 20 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీలలో తమ సత్తాను చాటుతున్నారు. శుక్రవారం 70వ ఎస్జీఎఫ్ అండర్ 14 ఉమ్మడి జిల్లా స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలలో పెద్ద కొడప్గల్ విద్యార్థిని, విద్యార్థులు తమ ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పెద్ద కొడప్గల్ విద్యార్థులు వెళ్తారని ప్రధానోపాధ్యాయురాలు కమల తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్న ఫిజికల్ డైరెక్టర్ సత్యంను, విద్యార్థులను (కృష్ణ, ప్రశాంత్, ప్రియాంక) సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయ బృందం నాగ్నాథ్, కిషోర్, రాజు, ఉమాదేవి, సుదర్శన్ రెడ్డి, తదితరులు అభినందించారు.

కరీంనగర్ నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ ఓరియంటెడ్ కాంటెస్ట్ ప్రోగ్రాం

విద్యార్థుల్లో పోటీతత్వం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

కరీంనగర్ టౌన్, నవంబర్ 20, (జనంసాక్షి)
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో పోటీతత్వం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో కరీంనగర్‌లోని నారాయణ పాఠశాలలో మాస్టర్ ఓరియంటెడ్ కాంటెస్ట్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీ కార్యక్రమాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమలోని సృజనాత్మకత, మేధస్సు, విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలను ప్రదర్శిస్తూ పోటీల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన వేదిక కల్పిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నిర్వాహకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావు, ఆర్ అండ్ డీ ప్రతినిధి వనిత పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధే నారాయణ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు నిరంతరం వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక రంగాల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.
విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా అందించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పోటీ తత్వంతో పాటు ఇతరుల ప్రతిభను గౌరవించడం, జట్టుగా పనిచేయడం వంటి విలువలు కూడా అలవడతాయని వివరించారు.
అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించి ప్రోత్సహించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, ఏహోలు, సాఫ్ట్ స్కిల్స్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





పైల్స్ ప్రారంభ దశలోనే గుర్తిస్తే మందులతోనే చికిత్స

○కరీంనగర్ మెడికవర్ లో అత్యాధునిక లేజర్ ట్రీట్‌మెంట్

○మెడికవర్‌లో వారం రోజులు పైల్స్‌కు ఉచిత కన్సల్టేషన్

○మెడికవర్ హాస్పిటల్ జనరల్ సర్జన్ డాక్టర్ తాహా



కరీంనగర్ హీరో నవంబర్ 20 (జనంసాక్షి) :

పైల్స్ సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే చాలా సందర్భాల్లో శస్త్రచికిత్స అవసరం లేకుండానే నియంత్రించవచ్చని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అవసరాన్ని బట్టి అత్యాధునిక లేజర్ చికిత్సా విధానాలు, శస్త్రచికిత్స మెడికవర్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. లేజర్ చికిత్స చేసుకుంటే రెండో రోజే డిశ్చార్జ్ అయి యథావిధిగా పనులు చేసుకోవచ్చని తెలిపారు. శుక్రవారం వరల్డ్ పైల్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్ మాట్లాడుతూ... పైల్స్‌డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వారం రోజుల పాటు ఉచిత కన్సల్టేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మలద్వారం వద్ద ఎలాంటి సమస్య ఉన్నా మొహమాటం లేకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా టాయిలెట్‌లో సెల్‌ఫోన్ వాడకం మానేయాలని తెలిపారు. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల పైల్స్ వచ్చే ప్రమాదం ఉందని వెల్లడించారు. మల విసర్జనలో రక్తస్రావం, నొప్పి, మంట, దురద, వాపు, గడ్డలు ఏర్పడటం పైల్స్ లక్షణాలని తెలిపారు. సమస్య కనిపిస్తే మసాలా తిన్నానని, అల్కాహాల్ తాగడం వల్ల వచ్చిందని భ్రమ పడకుండా, స్వయంగా వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పైల్స్ రావడానికి ముఖ్యంగా మలబద్ధకం, ఆహారంలో పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, శారీరక శ్రమ తగ్గడం ప్రధాన కారణాలని వివరించారు. రోగి పరిస్థితి, వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స అందిస్తామని, ప్రారంభ దశలో మందులు, ఆహార నియమాలు, జీవనశైలి మార్పులతో సమస్యను నియంత్రించవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్ల మార్పు, తగినంత నీరు తీసుకోవడం, వ్యాయామం చేయడం వల్ల పైల్స్ సమస్యకు దూరంగా ఉండవచ్చన్నారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మెడికల్ హెడ్ డాక్టర్ ప్రియాంక, ఆర్ ఎంవో డాక్టర్ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కల్వకుంట్ల గోపాల్ రావు



ముస్తాబాద్ నవంబర్ 20 (జనంసాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ లలో ఇందిరమ్మ కుటుంబ భీమా అని టెంట్లు వేసి హడావుడి చేస్తున్నారు ఇందులో ప్రజలు అర్థము చేసుకోవాలి కెసిఆర్ వున్నప్పుడు ఒక్క గుంటభూమి వున్నా కుటుంబ యాజమానికి 5 లక్షల రూపాయల రైతు భీమా ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చిన తరువాత బీమా రినివల్ చేయక కాలయాపన చేసారు. ఇప్పుడు అందరికి బీమా ఆయనే ఇచ్చే భీమ కోసం కుటుంబ యజమాని ఆత్మహత్య చేసుకోవాలి బలవంతంగా చనిపోతే ఇందిరమ్మ బీమా ఇస్తారన్నమాట బతికుండి కుటుంబాన్ని పోషించుకోవచ్చు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల కొరకు ఆశపడి కుటుంబ యజమాని చనిపోవాలి ఇలాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతుంది. యావత్ తెలంగాణ ప్రజలారా ఒక్కసారి మీరు గజాన్ని గుర్తు తెచ్చుకోండి మొదటి నుండి అబద్దాలతో ప్రజలను మోసం చేస్తూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి అతి త్వరలోనే తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెప్పి రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇది గుర్తుపెట్టుకో , వాస్తవానికి గుంట భూమి లేనివారు ప్రతీ ఊరిలో ఎంతమంది ఉంటారు. 4.లేకపోతే 5గురు ఉండచ్చు వారికీ ఇస్తె ఐపోయేదానికి ఉరఅందరికి కొత్తగా ఎదో ఇచ్చినట్లు బిల్డప్పు ఇస్తున్నారు. ఇది ప్రజలు గమనించాలి అని తెలిపారు.

ఇంటీరియర్ పనుల పేరుతో రూ. 9 లక్షలు తీసుకొని మోసం..

రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

కరీంనగర్, క్రైమ్ నవంబర్ 20 (జనంసాక్షి) :



నూతన ఇంటి ఇంటీరియర్ పనులు పూర్తి చేస్తామని ఒప్పందం కుదుర్చుకుని, రూ. 9 లక్షలు తీసుకున్న తర్వాత పని పూర్తి చేయకుండా, అదనపు డబ్బుల కోసం వేధిస్తున్నారని ఆరోపిస్తూ బాధితుడు శుక్రవారం కరీంనగర్ రూరల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ?బాధితుడు దాసరి శ్రీకాంత్ (తండ్రి: స్వామి, వయస్సు: 39 సం.లు, స్వగ్రామం: కటికనపల్లి, ధర్మారం మండలం, పెద్దపల్లి జిల్లా) తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన ప్రస్తుతం తీగలగుట్టపల్లిలో నివాసముంటూ, అక్కడి మణికంఠేశ్వరి నగర్ (రోడ్ నెం. 7, కేఆర్ బిల్డింగ్ రోడ్డు)లో నూతన ఇంటి నిర్మాణం చేపట్టారు. ఆ ఇంటి పూర్తి ఇంటీరియర్ పనుల కోసం హైదరాబాద్‌కు చెందిన 'సంయుక్త ఆర్కిటెక్ట్స్ ఆ ఇంటీరియర్స్' ప్రతినిధి సంయుక్త ప్రియాంకతో 06-07-2026న రూ. 16,00,000/- (పదహారు లక్షల రూపాయలు)కు వ్రాతపూర్వక ఒప్పందం చేసుకున్నారు.ఒప్పందం ప్రకారం 2 నెలల కాలవ్యవధిలో పని పూర్తి చేయాల్సి ఉండగా, ఇందుకోసం బాధితుడు ఇప్పటివరకు రూ. 9,00,000/- చెల్లించారు. అయితే కేవలం రూ. 4 నుండి 5 లక్షల విలువైన పని మాత్రమే చేసి, గడువు ముగిసినా మిగిలిన పనిని పూర్తి చేయలేదని బాధితుడు పేర్కొన్నారు. పైగా, పని పూర్తి చేయకుండానే మరో రూ. 3,00,000/- ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ, కాలయాపనతో ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ఒప్పంద ప్రకారం పని పూర్తి చేయకుండా మోసానికి పాల్పడుతూ, ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న సంయుక్త ప్రియాంకపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని దాసరి శ్రీకాంత్ కరీంనగర్ రూరల్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌ను కోరారు.

ఇందిరమ్మ భీమా పథకాన్ని ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

కమాన్ పూర్, నవంబర్ 20, (జనంసాక్షి) :

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీలో నమోదు చేసుకోవాలని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఇందిర కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని అర్హులైన వారందరూ ఇట్టి పథకాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామెర దేవయ్య, వడ్లకొండ శంకర్, పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్, కరోబార్ రాచకొండ భీమరాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయండి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి



ముస్తాబాద్ నవంబర్ 20 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరులతో ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 23వ తారీఖున కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో , జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి కోరారు. దేశంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను చెప్పి కొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మనమందరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి మద్దతుగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది రానున్న రోజుల్లో దేశాన్ని ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి 23న జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ గారు హాజరయ్యే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి



జక్రాన్‌పల్లి నవంబర్ 20 (జనంసాక్షి)

జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముసలాపురం వేణుగోపాల్ గౌడ్ (42) అనే గీత కార్మికుడు తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి..19.11.2026 నాడు సాయంత్రం 04:30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆర్మూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూరాత్రి సుమారు 12 :30 గంటల సమయంలో మృతి చెందాడు మృతుడికి భార్యా స్వప్న ముగ్గురు కుమార్తెలు ఉన్నారు మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు జక్రాన్‌పల్లి పోలీసులు తెలిపారు.

ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభోత్సవం & పత్రాల పంపిణీ కార్యక్రమం



కరీంనగర్, క్రైమ్ నవంబర్ 20 (జనంసాక్షి) :

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 35, 36, 37 డివిజన్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ బీమా" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కరీంనగర్‌లోని డివిజన్ వార్డ్ కార్యాలయంలో (మారుతీ నగర్) లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ బీమా పథకానికి సంబంధించిన పత్రాలను అందజేశారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఆపద్బంధు బీమా సదుపాయం లభిస్తుందని, ఇది ప్రతి కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు సాధవేణి సుజాత, కె.ఏ.పి.పి. చంద్ర, తోట అనిల్, సంబంధిత అధికారులు,ప్రశాంత్, మెతుకు రజని కాంత్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలు

ఉన్నత స్థితికి ఎదగాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరం

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 20,(జనం సాక్షి):

గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలని,పుస్తక పఠనమే మనిషి అభ్యున్నతికి ప్రధాన మార్గమని ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, తెలంగాణ వ్యవస్థాక అధ్యక్షులు ముదిగంటి సుధాకర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.శశిజా దేవి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.



అనంతరం దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..పుస్తకాలు మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే గొప్ప మార్గదర్శకాలని,పుస్తక పఠనం ద్వారా అజ్ఞానం తొలగిపోయి విజ్ఞానం పెంపొందు తుందని అన్నారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే పెద్దల మాటలు పుస్తకాల విలువను తెలియ జేస్తాయని పేర్కొన్నారు.దొంగలు దోచుకోలేని సంపద విజ్ఞానమని,ఇతరులకు పంచిన కొద్దీ మరింత పెరిగేది జ్ఞానమని వివరించారు.ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న ప్రముఖుల విజయాల వెనుక పుస్తక పఠనం కీలక పాత్ర పోషించిందని అన్నారు. టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు మాట్లాడుతూ.. విద్యార్థులు టీవీలు,సినిమాలతో విలువైన సమయాన్ని వృథా చేయకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు .గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు పారమిత విద్యార్థిని అశ్విక ఎంపిక

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 20,(జనంసాక్షి):

తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎన్.అశ్విక ఎంపికైంది.ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో అశ్విక అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆమె పాల్గొననుంది.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అశ్వికను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు,డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత,రాకేశ్,వి.యు.యం. ప్రసాద్,వినోద్ రావు,ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో,వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రాజు, సాజన్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి ముందు చూపు
- అద్భుత పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పతం వైపు అడుగులు
- వయోవృద్ధులకు కూడా త్వరలో పెన్షన్..
- త్వరలో ఎనిమిదిన్నర కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే . చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్,నవంబర్ 20(జనంసాక్షి) :

ప్రతి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేందుకు,సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ఇందిరాగాంధీ కుటుంబ బీమా పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించారు.అనంతరం పట్టణంలోని 10 వ వార్డులో నూతన ఇందిరమ్మ గృహాన్ని లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నూతన గృహాన్ని, సందర్శించి, ప్రభుత్వ విప్ విజయరమణ రావు ప్రారంభించారు.తదుపరి సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాల మైదానంలో కోకో క్రీడల పోటీలను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా పలు సమావేశాలలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ బీమా పథకం వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపు ఆలోచనతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని, బుధవారం సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మృతి చెందితే ఈ బీమా వర్తిస్తుందని రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి బీమా వర్తిస్తుందని ఎలాంటి షరతులు లేకుండా పథకాన్ని ప్రజల కోసం ముఖ్యమంత్రి ఇందులో జయంతి కానుకగా అందిస్తున్నారని వివరించారు.



కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ప్పటి నుండి గత ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలుపరచని వాటిని కూడా నేడు వాటిని ప్రజల కళ్ళముందు ప్రత్యక్షంగా అమలు పరిచి చూపిస్తున్నారని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో కానీ రేషన్ కార్డులలో ప్రజలకు మొండి చేయి చూపించిందని వివరించారు. మరో నాలుగైదు రోజులలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రూ. 8.30 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు భూమి పూజ చేయనున్నట్లు వివరించారు. చదువుకునే విద్యార్థులకు చక్కటి మెరుగైన విద్యను అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ, చైర్మన్ ప్రకాష్ రావు,మునిసిపల్ వైస్ చేర్మెన్ అంతటి పుష్పలత,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ టి రమేష్ , నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్నా యక్ దామోదర్ రావు,అంతటి లక్ష్మణ్, కౌన్సిలర్లు చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, గాదాసు మంజుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ తోపాటు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కుమార్ కిషోర్, ఈర్ల స్వరూప శేఖర్,మోబిన్, రఫిక్,దున్నపోతుల రాజయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పలువురు పాల్గొన్నారు.







ఆపదలో ప్రావీన్యుడు

- మన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్
- తుఫాన్ వేళ విద్యుత్ పునరుద్ధరణలో విశేష సేవలకు అరుదైన సన్మానం- కాంట్రాక్టర్లకు ఘన సన్మానం

సుల్తానాబాద్,నవంబర్ 20(జనంసాక్షి) :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమలో పెను తుఫాన్ బీభత్సం సృష్టించి అల్లకల్లోలం కాగా, సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,ఆంధ్రప్రదేశ్లో కరెంటును పునరుద్ధరణ చేయుటలో తన ప్రావీణ్యతను చాటి చెప్పి ఆదర్శంగా నిలిచారు.కాంట్రాక్టర్లు అందర్నీ చైతన్యపరిచి సమాజ సేవలో ముందున్నందుకుగాను అరుదైన ఘన సన్మానం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ ఈ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజాసేవలో విద్యుత్ కార్మికులు,కాంట్రాక్టర్ల అంకితభావం అభినందనీయమన్నారు.ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విశేష కృషి చేసిన విద్యుత్ కాంట్రాక్టర్లు, కార్మికుల సేవలను గుర్తిస్తూ కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.తుఫాన్ కారణంగా విద్యుత్ స్తంభాలు,విద్యుత్ లైన్లు దెబ్బతిని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సమయంలో, ప్రజలకు త్వరితగతిన విద్యుత్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సత్యం పవర్ సిస్టమ్స్ చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తన స్కిల్డ్ వర్కర్స్ బృందంతో హుటాహుటిన కోనసీమ జిల్లాకు బయలుదేరి,తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో కీలక పాత్ర పోషించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అంకితభావంతో, సమన్వయంతో పనిచేస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చేసిన కృషిని విద్యుత్ శాఖ అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ను ఘనంగా సన్మానించడంతో పాటు, విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో సేవలందించిన కాంట్రాక్టర్లు భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి లనుఅసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మీటర్స్ కరీంనగర్ దరావత్ రవి ని సైతం సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో విద్యుత్ శాఖ అధికారులు,కాంట్రాక్టర్లు,కార్మికులు సమిష్టిగా బాధ్యతతో పనిచేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమని,ప్రజల అవసరాలే ప్రాధాన్యతగా భావించి కష్టకాలంలో సేవలందించిన వారి కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం పెద్ద పీట

- క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహిస్తాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు
- ఘనంగా ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలు



సుల్తానాబాద్,నవంబర్ 20(జనంసాక్షి) :

క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలబాలికల ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలను ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి ,క్రమశిక్షణకు, పట్టుదలకు దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని,వారికి తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని, ఇక్కడ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు.సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తూ, పోటీల నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, కరీంనగర్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, తుల శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్,పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు,కుమార్ కిషోర్,అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్,పీడీలు రవి,ప్రసాద్,శ్రీనివాస్,వెంకటేష్,ప్రణయ్,విష్ణు,రేణుక, ఖాజాబీ, సరస్వతి, శ్రీలక్ష్మి, సంపత్,కల్వల వెంకటేష్, అజ్జు,సత్యం, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



వెలిచాల సబ్‌స్టేషన్ ప్రారంభం ప్రారభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వెలిచాలజనంసాక్షి): గ్రామంలో నూతనంగా 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా వెలిచాల గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు, విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు అవకాశం కలగనుంది.ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు శ్రీనివాస్,అనిల్ కుమార్, వేణు,అరవింద్ రెడ్డి, జి.టి. వెంకటేశ్వర్లు కొమ్ముకమ్మలేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే వెలిచాల గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి , ఎస్ఐ రాజు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియ ప్రారంభం...

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 20, (జనంసాక్షి) : కుటుంబ పెద్దకు ఏదైన ఆపద వస్తే ఆ కుటుంబ రోడ్డున పడకూడదని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించి ప్రపతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ 5 లక్షల కవర్ ఉండేలా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టిందని ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ నంది కిషన్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం ఇందిరమ్మ బీమా పథకాన్ని సర్పంచ్ ఎలగందుల నరసింహులు, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ నంది కిషన్, ఎంపిఓ గౌరీ శంకర్‌లు కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు పక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా కూడా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు ప్రక్రియను వివిధ గ్రామాలలో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, బిల్ కలెక్టర్ బాలకృష్ణ, వార్డు సభ్యులు మల్లారపు మానస, చెన్నయ్య, అంతేర్పుల గోపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బిపేట రాజ్ కుమార్, శనిగరపు బాలరాజ్, మద్దుల శ్రీపాల్‌రెడ్డి, సాదు సాయిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, గంట రవిగౌడ్, గంట బుచ్చగౌడ్, మిరియల్‌కర్ చందు, అబ్దుల్ పుల్లయ్య గారి తిరుపతిగౌడ్, వడ్నాల వెంకటేష్, ధర్మేందర్, బిజెపి నాయకులు రావుల గాల్‌రెడ్డి, అంతేర్పుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



బ్యాలవివాహాలను నిర్మూలనకు సహకరించాలి

రామడుగు(జనంసాక్షి):
మండలంలోని గొపాలరావుపేట జిల్లాపరిషత్ పాఠశాలలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సఖి వన్‌స్టాప్‌బినీజూ కరీంనగర్, 100 రోజుల బాల్య వివాహ రహిత భారత్ అవగాహన సదస్సులో బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మిరుపూరి వెంకటేష్ మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ బాల్య వివాహ రహిత భారత్ అవగాహన సదస్సులో భాగంగా బాల్య వివాహం అనగా అనగా 18 సంవత్సరాల లోపు అమ్మాయి 21 సంవత్సరాల లోపు అబ్బాయి పెళ్లి చేసుకోవడం నేరం ఒకవేళ ఎవరైనా చేసుకున్నట్లయితే 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడును దీనికి సహకరించిన వారికి పాల్గొన్న వారికి జరిపించిన వారు శిక్ష అర్హులు కావున బాలికలు 18 సంవత్సరాలు దాటిన తర్వాత బాలురు 21 సంవత్సరాలు దాటిన తర్వాత పెళ్లి చేసుకోవాలి ఎవరైనా మీ గ్రామంలో ఇటువంటి పెళ్లి చేస్తున్నారని తెలిస్తే 1098 కాల్ చేయగలరు మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని చెప్పారుఅలాగే సఖి కరీంనగర్ జిల్లా అడ్మిన్ శ్రీమతి లక్ష్మీ గారు మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి సమస్యలు వచ్చినా యు మహిళలకు ఎటువంటి సమస్యలు వచ్చినా 1098ఽ181 సంప్రదించగలరని అలాగే బాలికలు ఎటువంటి సామాజిక మాధ్యమాల్లో బానిస కావద్దని ప్రతి ఒక్కరూ లక్ష్యం పెట్టుకొని చదువుకొని తమకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎవరు మత్తు పదార్థాలు సేవించవద్దని మీ గ్రామంలో మీరు చుట్టుపక్కల ఎవరైనా మాదకదవ్యాలు సేవిస్తే 100 నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఆదర్శం..ఆ నేత

మతిస్థిమితం లేని దివ్యాంగు రాలకి పునర్జన్మనిచ్చిన సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్



సుల్తానాబాద్,నవంబర్ 20(జనంసాక్షి) : అన్ని అవయవాలు సరిగ్గా ఉన్నాకన్న తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోలేని నేటి పరిస్థితుల్లో,ఓ మానసిక దివ్యాంగురాలికు పునర్జన్మను ఇచ్చి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్.వివరాల్లోకి, వెళితే సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం రాత్రి కాల్వశ్రీరాంపూర్ రోడ్డు దుకాణ సముదాయాల ముందు ఒంటరిగా కూర్చున్న మహిళను చూసి,చలించి పోయాడు.తన దగ్గరికి వెళ్లి వివరాలు అడగగా తాను రెండు రోజుల నుండి అన్నం తినలేదని చెప్పడంతో అప్పటికప్పుడు పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్లో టిఫిన్ తీసుకువచ్చి ఇచ్చారు. మహిళ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న వృద్ధాశ్రమం కి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయగా వారు వెంటనే అక్కడికి మహిళను తరలించాలని కోరారు. యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్ సహకారంతో అదే రోజు రాత్రి వృద్ధాశ్రమంలో మహిళను చేర్పించారు. రెండు మూడు రోజుల పాటు ఆ మహిళ ప్రవర్తనను గమనించిన సెంటర్ నిర్వాహకులు మతి స్థిమితం లేకుండా ఉన్నవారికి గుండు చేయించడం వల్ల గతం జ్ఞాపకం వస్తుందని ఆలోచనతో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ కు విషయాన్ని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని నాయి బ్రాహ్మణుడిని తీసుకువచ్చి మహిళకి పునర్జన్మ అనగా తలనీలాలు తీసివేసి చక్కటి దుస్తులను అందించి మహిళతో కాసేపు ముచ్చటించారు. తన పేరు లక్ష్మి అని తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని భర్త తనను విడిచి పెట్టారని తన సొంత ఊరు సికింద్రాబాద్ దగ్గర అత్తగారి ఊరు కనుకుల అని తెలిపింది.మహిళకి ఒక కాలు లేకపోవడంతో ఒంటికాలతోనే జీవిస్తోంది.మహిళకి పునర్జన్మ అందించిన యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ కి ప్రశంసల వెల్లువ వస్తుంది.తోటి వారికి తోచిన సహాయం చేయాలని ఆయన సంకల్పం గట్టిదని, ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి ఎదుటివారికి ఎంతో కొంత సహాయం చేయాలని తన తల్లిదండ్రులు తనకు తెలియజేశారని,సుల్తానాబాద్ పరిసర ప్రాంత ప్రజలకు ఏదో రకంగా సమాజ సేవలో ముందున్నడం తనకు సంతోషాన్ని అందించిందని, తాను తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ ఇలాంటి వృద్ధులలో తన తల్లిదండ్రులను చూసుకుంటూ వారికి ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. మనిషి జన్మ పుట్టినప్పటినుండి ఏదో రకంగా ఎవరికో ఒకరికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నారేడు గట్టు స్వామి ,నరేష్ వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇందిరమ్మ జీవిత భీమా

- ప్రారంభించిన సర్పంచ్ మహమ్మద్ మొహీజ్

రామడుగు(జనంసాక్షి): రామడుగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పధకం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెందోట రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం మల్లేశం ,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్ ,కర్నె శ్రీలత - శ్రీనివాస్, ఎండీ. ఆరీఫ్,సిరికొండ పల్లవి - సాయి తేజ, నీలం అరుణ - లక్ష్మణ్,రాగం స్వప్న - రవి,సామంతుల సుజాత - తిరుపతి,కారుపాకల నరేష్,చంద అనిల్,మామిడి శ్రవణ్,మ్యాదారం అర్చన - అనిల్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం మరియు గ్రామస్తులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

